క్లుప్తంగా

ఇంచార్జి ఎంపీపీగా బాధ్యతల స్వీకరణ



కామారెడ్డి రూరల్: కామారెడ్డి మండల వైఎస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్‌కు ఎంపీపీగా ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. శనివారం ఆయన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు విదేశీ పర్యటనకు వెళ్లడంతో ఆయన స్థానంలో ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ముజీబుద్దీన్, మాజీ ఎంపీపీ లద్దూరి మంగమ్మ లక్ష్మీపతి యాదవ్ పాల్గొన్నారు.

హెచ్ఎం..



గణేష్

పెద్దకొడప్‌గల్: మండలంలోని వడ్లం జెడ్పీ ఉన్నత పాఠశాల కాంప్లెక్ హెచ్‌ఎంగా గణేశ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ 8 ఏళ్ల పాటు హెచ్‌ఎంగా పని చేసిన రామాంజనేయులకు ఆరోగ్యం సహకరించక పోవడంతో డీఈవో ఆదేశాల మేరకు బాధ్యతల నుంచి తప్పుకొని అదే పాఠశాలలో పని చేస్తున్న గణేష్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు.

యోగా గురువులకు సన్మానం



కామారెడ్డి అర్బన్: పతంజలి యోగా సమితి మహిళా విభాగం ఆధ్వర్యంలో యోగా గురువులు గరిపల్లి అంజయ్య, గడ్డం రాంరెడ్డిలను శనివారం సన్మానించారు. కార్యక్రమంలో మహిళా యోగా టీచర్లు కరుణ, హిమబిందు, హరిత, రజిత తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలకు రోడ్డు ఏర్పాటు



దోమకొండ: మండల కేంద్రంలో ఉన్న సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలకు శనివారం ఫార్మేషన్ రోడ్డు వేశారు. ఇదివరకు ఉన్న రోడ్డు గుంతలమయంగా మారడంతో ఈ విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి రోడ్డు పనులను చేయించారని జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నల్లపు అంజలి, ఉప సర్పంచ్ గజవాడ శ్రీకాంత్, బీఆర్ఎస్ నాయకులు కానుగంటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమ వ్యర్థాల నుంచి కాపాడాలి



భిక్కనూరు: ఎంఎస్ఎన్ పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాల నుంచి కాపాడాలంటూ వీడీసీ ఆధ్వర్యంలో కాచాపూర్‌లో చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి 68వ రోజుకు చేరుకున్నాయి. నిరసన దీక్షలో కాచాపూర్ గ్రామానికి చెందిన రవీందర్‌గౌడ్, సాయిరెడ్డి, చంద్రారెడ్డి, మల్లారెడ్డి ఆకుతోట స్వామి, పబ్బతి లింగం, మద్రి శ్యామల, మేడి నరసవ్వ, కామిండ్ల మల్లమ్మ, గోటే రేణుకా పాల్గొన్నారు.

ప్రభుత్వ విప్ గోవర్ధన్‌కు సన్మానం

కామారెడ్డి అర్బన్: దేవునిపల్లి పద్మశాలి సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.4 లక్షలు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా శనివారం సంఘం ప్రతినిధులు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంపీపీ ఉర్దొండ నరేష్, సంఘం ప్రతినిధులు కుసుమ రాజారాం, దత్తాత్రి, సిద్దిరాములు, లక్ష్మీపతి, క్యాతం శ్రీనివాస్, యెల్లె కృష్ణ, సబ్బని శ్రీనివాస్, జి.శివాజీ పాల్గొన్నారు.

యువకుడి గల్లంతు



బిచ్కుంద: సీతారాంపల్లికి చెందిన భరత్‌రెడ్డి (22) కర్ణాటకలోని ఓ రిజర్వాయర్‌లో గల్లంతయ్యాడు. భరత్‌రెడ్డి బంధువులతో కలిసి శనివారం హంపి యాత్రకు వెళ్లి రిజర్వాయర్‌లో స్నానం చేస్తుండగా గల్లంతయ్యాడు. ఆయన హైదరాబాద్‌లో ఐటీ కంపెనీలో ఉద్యోగంలో చేరి మూడు రోజులు అవుతుంది. శని, ఆదివారం సెలవు ఉందని ఇంటికి వచ్చి మేనమామ కొడుకుతో కలిసి విహార యాత్రకు వెళ్లాడు.

రోడ్డుకు దక్కని మోక్షం!

- డ్రెయినేజీ, నీటి సౌకర్యం కరువు
- వర్షాకాలంలో చెరువును తలపించే విధంగా రోడ్లు
- పట్టించుకోని పాలకవర్గం



సీసీ రోడ్డు కోసం ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాలనీవాసులు(ఫైల్)



కల్కినగర్‌లో అధ్వానంగా ఉన్న రోడ్డు

కామారెడ్డి రూరల్: మున్సిపల్ పరిధిలోని కల్కినగర్‌లో గ్రామీణ ప్రాంతాల్లో మాదిరి ఇంకా మట్టి రోడ్లే దర్శనం ఇస్తున్నాయి. సిమెంట్ రోడ్డు వేయించాలని స్థానికులు పలుమార్లు పాలకవర్గం సభ్యులకు విన్నవించినా ఫలితం కన్పించడంలేదు. కనీస మౌలిక వసతులు డ్రెయినేజీ, తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడంతో మీరైనా స్పందించి సిమెంట్ రోడ్డు వేయించడంతో పాటు డ్రెయినేజీ, తాగునీటి సౌకర్యం కల్పించాలని స్థానికులు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, మున్సిపల్ చైర్‌పర్సన్ నిట్టు జాహ్నవికి లిఖిత పూర్వంగా విన్నవించినా స్పందనలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కడ చూసినా దుర్గంధం వెదజల్లుతోందని కాలనీవాసులు గోడు వెల్లబోసుకుంటున్నారు. కల్కినగర్, వాసవీ కాలని, దేవునిపల్లి గ్రామస్తులు ఇదే రోడ్డు గుండా కామారెడ్డి పట్టణంలోని వివిధ పాఠశాలలు, కళాశాలలకు విద్యార్థులు సైకిళ్లు, ద్విచక్ర వాహనాల్లో వెళ్తుంటారు. అయినా రోడ్డు వేసేందుకు మాత్రం పాలకులు చిన్నచూపు చూపు చూస్తున్నారు. మట్టి రోడ్డు గుంతలమయంగా మారడంతో పలుమార్లు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. వర్షకాలమైతే విద్యార్థులు బురుదలో పడిపోయిన సందర్భాలు ఉన్నాయి. గతంలో నిర్వహించిన పట్టణ ప్రగతి కార్యక్రమంలో సిమెంట్ రోడ్డు వేయిస్తానని కౌన్సిలర్ చెప్పినప్పటికీ కనీసం తట్టెడు మొరం కూడా వేయలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విప్, మున్సిపల్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు స్పందించి సీసీ రోడ్డు వేయించి డ్రెయినేజీ ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

పాలకులు స్పందించాలి



సరైన రోడ్డు లేక స్థానికులు పడుతున్న ఇబ్బందులపై పాలకులు వెంటనే స్పందించి సమస్యను తీర్చాలి. సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం నుంచి ప్రజ్ఞ కాలేజీ వరకు సిమెంట్ రోడ్డు వేస్తే ఎంతో ఉపయోగం.

– సుక్క కాశగౌడ్, కల్కినగర్

హామీ నిలబెట్టుకోవాలి



దేవునిపల్లి, లింగాపూర్, కామారెడ్డికి వెళ్లే లింక్ రోడ్డును బీటీ రోడ్డుగా మారుస్తామని పాలకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి. రోడ్డుతో పాటు డ్రెయినేజీ నిర్మించాలి. పాలకులకు ఎన్నికలప్పుడే ప్రజలు గుర్తొస్తారు.

– నర్సింలు, కల్కినగర్

కుల సంఘ భవనాలకు నిధులు మంజూరు



ప్రొసీడింగ్ ప్రతులను అందజేస్తున్న గంప గోవర్ధన్

రామారెడ్డి/కామారెడ్డి క్రైం: మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన వివిధ కుల సంఘ భవనాలకు, దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. ముదిరాజ్ కులానికి సంబంధించి పెద్దమ్మ ఆలయానికి రూ. 5 లక్షలు, గంగపుత్ర, కురుమ, ఎస్సీ కుల సంఘాలకు, ఐబీసీ చర్చికి రూ.3 లక్షల చొప్పున మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ ప్రతులను శనివారం కామారెడ్డి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అందజేశారు. కార్యక్రములో ఎంపీపీ దశరత్ రెడ్డి, ఆ న్నారం సర్పంచ్ అమృత, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి బుచ్చిరెడ్డి, యువజన అధ్యక్షుడు గడ్డం రవీందర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రాంరెడ్డి, అన్నారం బీఆర్ఎస్ నాయకులు బాల్‌రాజు, శంకర్, మైసయ్య బస్తా స్వామి, కురుమ బీరయ్య, మోషయ్య, మద్ది కుంట పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆర్థిక భరోసా



చెక్కులను పంపిణీ చేస్తున్న గంప గోవర్ధన్



బీమా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే సురేందర్

కామారెడ్డి క్రైం: నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక భరోసా లభిస్తోందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన 45 మందికి మంజూరైన రూ.19.45 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్, బీఆర్ఎస్ పార్టీ బీమా చెక్కులను శనివారం ఆయన స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు, అనారోగ్య కారణాలతో చికిత్స నిమిత్తం ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న వారికి సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ ఎంకె ముజీబొద్దిన్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జూకంటి ప్రభాకర్‌రెడ్డి, అధికార ప్రతినిధి బల్వంత్ రావు, చాట్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

సదాశివనగర్: మండలంలోని వజ్జపల్లి గ్రామానికి చెందిన ఒడ్డె లాలు అనే బీఆర్ఎస్ కార్యకర్త ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతి చెందడంతో బాధిత కుటుంబానికి రూ. 2 లక్షల ప్రమాద బీమా చెక్కును ఎమ్మెల్యే జాజాల సురేందర్ అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సయ్య, ఉప సర్పంచ్ ప్రభాకర్ రావు, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్, మహేందర్ రెడ్డి, మర్కంటి బుచ్చన్న, శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

శిథిలావస్థలో పశు వైద్యశాలలు



శిథిలావస్థలో ఉన్న బొమ్మన్‌దేవ్‌పల్లి పశువైద్యశాల

నస్రుల్లాబాద్: రాష్ట్ర ప్రభుత్వం పశు పోషణ పెంచేందుకు బర్రెలు, గొర్రెలను పంపిణీ చేస్తున్నా వాటి చికిత్స కోసం ఏర్పాటు చేసిన పశు వైద్యశాలలు శిథిలావస్థకు చేరుకున్నా పట్టించుకోవడం లేదు. దీనికి తోడు వైద్యులు కూడా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని నస్రుల్లాబాద్, బొమ్మన్‌దేవ్‌పల్లి, నాచుపల్లి, మిర్జాపూర్, దుర్కి గ్రామాల్లో పశు వైద్యకేంద్రాలు ఉన్నాయి. అయితే దుర్కి పశువైద్య కేంద్రంలో మాత్రమే డాక్టర్ ఉన్నారు. మిగిలిన నాలుగు చోట్ల డాక్టర్లు లేకపోవడంతో అందులో పని చేస్తున్న సిబ్బంది పశువులకు చికిత్స చేస్తున్నారు. మండలంలో పశు వైద్య కేంద్రాలుంటే బొమ్మన్‌దేవ్ పల్లి, నస్రుల్లాబాద్‌లో ఉన్న భవనాలు శిథిలావస్థకు చేరాయి. పాలకులు, అధికారులు స్పందించి శిథిలావస్థలో ఉన్న పశు వైద్య కేంద్రాల్లో నూతన భవనాలు నిర్మించి డాక్టర్లు అందుబాటులో ఉండేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

నవోదయ పాఠశాలకు ఎంపిక



మణికంఠ



సాక్షి

మద్నూర్: నవోదయ పాఠశాలకు మద్నూర్‌కు చెందిన వడ్డెవార్ మణికంఠ, సంకే సాక్షి ఎంపికయ్యారు. ఆ ఇద్దరు విద్యార్థులను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

రేపు నవదుర్గ వ్రతం

కామారెడ్డి అర్బన్: కామారెడ్డి తూర్పు హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీశారదామాత ఆలయంలో సోమవారం సామూహిక నవదుర్గ వ్రతం నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వ్రతంలో పాల్గొనే వారికి పూజ సామాగ్రి ఆలయం తరపున అందజేస్తామని పేర్కొన్నారు.

షిర్డి సాయి ఆలయంలో..

నస్రుల్లాబాద్: మండలంలోని నెమ్లి గ్రామంలో గల షిర్డి సాయి ఆలయంలో సోమవారం గురు పౌర్ణమి వేడుకలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

వైద్యులు ప్రాణదాతలు

- జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పలువురికి సన్మానం



వైద్యులను సన్మానిస్తున్న బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్



కామారెడ్డి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో..

సాక్షి, నెట్‌వర్క్: వైద్యులు ప్రాణదాతలు అని పలువురు పేర్కొన్నారు. శనివారం జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలువురి డాక్టర్లను ప్రజాప్రతినిధులు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మానించి వారి సేవలను కొనియాడారు.



బిచ్కుందలో ఎంపీపీ అశోక్ పటేల్..



ఎల్లారెడ్డిలో..

మాట తప్పిన ప్రభుత్వం

- మండల సర్వసభ్య సమావేశంలో సర్పంచ్ ఆవేదన



సమావేశంలో పాల్గొన్న ఎంపీపీ, జెడ్పీ వైస్ చైర్మన్

బీబీపేట: పంచాయతీలకు సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులందరూ ఏకగ్రీవంగా ఎన్నికైతే రూ. 20 లక్షలు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం పాలకవర్గాలు ఏర్పాటై కొన్నేళ్లు అయినా మాట తప్పి నిధులు ఇవ్వకపోవడాన్ని శివారు రాంరెడ్డిపల్లి సర్పంచ్ ప్రభాకర్ తప్పుపట్టారు. శనివారం స్థానిక రైతు వేదికలో ఎంపీపీ బాలమణి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శివారు రాంరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సరిపడా ఉపాధ్యాయులు లేరని మరో టీచర్‌ను నియమించాలని సమావేశంలో తీర్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మెన్ ప్రేమ్‌కుమార్, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో పూర్ణచంద్రోదయ కుమార్, తహసీల్దార్ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



అంగన్‌వాడి కేంద్రాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు దామోదర్, అశోక్‌రెడ్డి, బోనగిరి ఎల్లయ్య, అబ్దుల్ అలీ మహ్మద్ చిన్నారులకు బాలామృతం, బాలింతలకు కోడి గుడ్లు పంపిణీ చేశారు.

బాన్సువాడ రూరల్: గర్భిణులు, బాలింతలు, చిన్నారుల కోసం అంగన్‌వాడీ సెంటర్లలో పంపిణీ చేస్తున్న పౌష్టిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇబ్రాహింపేట్ సర్పంచ్ మాలెపు నారాయణరెడ్డి కోరారు. శనివారం ఆయన అంగన్‌వాడీ టీచర్ శివగంగతో కలిసి చిన్నారుల ఎత్తు, బరువును పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయితీ జూనియర్ అసిస్టెంట్ శాబుద్దీన్, పల్లె దవాఖాన డాక్టర్ అమీర్ పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని మల్లయ్యపల్లి, తిమ్మారెడ్డి, తిమ్మాపూర్, మత్తమాల గ్రామాల్లోని

బీజేపీతోనే అభివృద్ధి సాధ్యం



పెద్ద తడ్గూర్‌లో కేంద్ర పథకాలను వివరిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార



లింగాయిపల్లిలో..

మద్నూర్: బీజేపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార పేర్కొన్నారు. మద్నూర్ మండలం పెద్ద తడ్గూర్, పెద్ద ఎక్లార, ఖరగ్, సలాబత్‌పూర్‌లో శనివారం ఆమెతో పాటు తమిళనాడు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గోవిందరాజు జ్యోతి ఇంటింట తిరిగి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయాన్ని దర్శించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు హన్మండ్లు, వెంకట్‌కాలే, ఈరేశం, హన్మండ్లు, తుకారం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

పెద్దకొడప్‌గల్: మండలంలోని పోచారం గ్రామంలో కేరళ రాష్ట్రం బీజేపీకి చెందిన విస్తారక్ సుమతి, మండల అధ్యక్షుడు హన్మండ్లు ఇంటింట ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అంజని, రమగౌడ్, రవి పాల్గొన్నారు.

కామారెడ్డి రూరల్: మండలంలోని రాఘవపూర్ గ్రామంలో బీజేపీ సర్కార్ గోడ రాత కార్యక్రమంలో భాగంగా తమిళనాడుకు చెందిన విస్తారక్ కలై సెల్వి పాల్గొన్నారు. ప్రతి బూత్‌లో కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.

నిజాంసాగర్: మండలంలోని పలు గ్రామాల్లో బీజేపీ తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి వీవీ భాస్కర్ ఆధ్వర్యంలో కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బోయిని సాయిలు, నరేష్, నాయకులు వెంకట్, పురుషోత్తం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-4 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట భద్రత



తాడ్వాయి పరీక్షా కేంద్రం వద్ద బందోబస్తు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు

భిక్కనూరు/తాడ్వాయి/సదాశివనగర్: గ్రూప్–4 పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. తాడ్వాయి బాలికల గురుకుల పాఠశాల వద్ద ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్సై ఆంజనేయులు, భిక్కనూరులో ఎస్సై ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యారు. భిక్కనూరు మండలంలో ఏర్పాటు చేసిన మూడు కేంద్రాల్లో 152 మంది అభ్యర్థులు పరీక్షకు గైర్హాజరయ్యారు.



తాడ్వాయిలోని బాలికల గురుకుల పాఠశాలకు పరీక్ష రాసేందుకు వెళ్తున్న అభ్యర్థులు



భిక్కనూరు పరీక్ష కేంద్రం వద్ద..

మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

కామారెడ్డి అర్బన్: మున్నూరుకాపుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.5 వేల కోట్లు కేటాయించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మామిండ్ల అంజయ్య డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా కేంద్రంలో సంఘ భవనానికి ఎకరం స్థలం కేటాయించి హాస్టల్ నిర్మించాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి.అంజయ్య, జిల్లా ప్రతినిధులు కుంటి అంజనేయులు, నీలం నర్సింలు, బాజ లలిత, పద్మ, సంకరి లింగం, ముదాం లింగం తదితరులు పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక..

నాయీబ్రాహ్మణ సంఘం కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు

తాడ్వాయి: మండలంలోని క్రిష్టాజివాడిలో శనివారం నాయీబ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా చిన్న సంగయ్య, ఉపాధ్యక్షుడిగా గంగారాం, కార్యదర్శిగా మహేష్, కోశాధికారిగా భాస్కర్, సలహాదారులుగా బాలురాజు, రాజయ్య, అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా..



రాఘవేంద్ర

బాన్సువాడ: బీసీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడిగా రాఘవేంద్రను నియమించినట్లు డివిజన్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ తెలిపారు. విద్యార్థులకు స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్, ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై రాఘవేంద్ర పలు ఉద్యమాలు చేపట్టినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు విష్ణు, నగేష్, రాము తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో ఆధార్ నమోదు కేంద్రం



లింగంపేట: మండలంలోని పోతాయిపల్లి పోస్టాఫీసులో శనివారం ఆధార్ నమోదు కేంద్రాన్ని సర్పంచ్ లక్ష్మీనారాయణ ప్రారంభించారు. పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోన్ నంబర్, ఫొటో మార్పిడి, తప్పొప్పులు సరిదిద్దుకోవాలని సూచించారు. నూతన ఆధార కార్డు కూడా పొందవచ్చన్నారు. కార్యక్రమంలో పోస్టాఫీసు సిబ్బంది శ్రావణ్‌కుమార్, వెంకట్‌రాంరెడ్డి, లింగం, నితీష్‌రెడ్డి, రమ్య, రోషన్, మారుతి, వినోద్, అరుణ్ పాల్గొన్నారు.

కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తుల రాక

మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. కర్ణాటక, మహరాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి ఆలయంలో సత్యనారాయణ వ్రతం, అభిషేకాలు నిర్వహించారు.